తెలుగు దినపత్రిక https://aksharagalam.com

అక్షరగళం

ప్రతి అక్షరం ప్రజల కోసం

తెలంగాణ రౌండప్



# లక్ష్మయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే నారాయణరెడ్డి



**ఆమనగల్లు, అక్టోబర్ 26 (అక్షర గళం):**
కడ్తాల్ మండలం మక్త మధారం గ్రామానికి చెందిన రాజమోని లక్ష్మయ్య ఇటీవల ప్రమాదవశాత్తు కింద పడి గాయపడ్డాడు. హైదరాబాద్ లోని మాధవన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు.

విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అదివారం మాధవన్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న లక్ష్మయ్యని పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట మార్కెట్ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నర్సింహా,మార్కెట్ డైరెక్టర్ అంజయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బాలరాజ్ ఉన్నారు.



## మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ అక్టోబర్ 26 (అక్షర గళం):** వెల్దండ మండల పరిధిలోని తిమ్మినోని పల్లి గ్రామ మాజీ సర్పంచ్ సంగిరెడ్డి రామచంద్రారెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాశిరెడ్డి నారాయణరెడ్డి రామచంద్రారెడ్డిని పరామర్శించి ఆరోగ్య క్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉమా మనీలా సంజీవ్ కుమార్ యాదవ్ జక్కుల చిన్న జంగయ్య యాదవ్ నారాయణ నాయక్ హరికిషన్ నాయక్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్‌ను భారీ మెజారిటీతో గెలిపించండి

**వెల్దండ అక్టోబర్ 26 (అక్షర గళం):** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించండి మధురానగర్ లో కాంగ్రెస్ పార్టీ తరఫున రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు సీతక్క నాగర్ కర్నూల్ పార్లమెంట్





సభ్యులు డాక్టర్ మల్లు రవి ప్రచారంలో మంత్రులు ఎంపీతో కలిసి ప్రచారం లో పాల్గొన్న వెల్దండమండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్ కిసాన్ సెల్ తాలూకా అధ్యక్షులు పర్వత్ రెడ్డి రాష్ట్ర మాజీ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి తక్కలపెల్లి శేఖర్ జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు కొయ్యల పుల్లయ్య మండల మాజీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కడారి శ్రీనివాస్ యాదవ్ రాఘుయిపల్లిమాజీ సర్పంచ్ రాములు యాదవ్ సీనియర్ నాయకుడు చందు పాల్గొని ప్రచారంలో నవీన్ యాదవ్ గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలుగా ప్రజలకు మేలు చేస్తుందని కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరిస్తుందని ప్రచారం చేయడం జరిగింది.

## ఘనంగా విఎంఆర్ కాపు సేవ సమితి వనభోజన మహెూత్సవం

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26, (అక్షర గళం):**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని హెచ్ఎంటీ శివాలయం దేవస్థానం వద్ద విఎంఆర్ కాపు సేవ సమితి ఆధ్వర్యంలో వనభోజన మహెూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్,



మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లు ముఖ్య అతిధిగా హజరయ్యారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్నికులాల వారు ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో వనభోజనాలకు వెళ్ళడం సంప్రదాయంగా వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విఎంఆర్ కాపు సేవ సమితి అధ్యక్షులు మూర్తి, కోటేశ్వర్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట కోటేశ్వర్ రావు, మల్లారెడ్డి, ఎం ఎస్ వాసు, వెంకట రాఘవరావు, ఉపాధ్యక్షులు నాగకిషోర్.. తదితరులు పాల్గొన్నారు.







# డాక్టర్ అబ్దుల్ కలాం స్ఫూర్తి మనందరికీ సేవా దృక్పథాన్ని కల్పించింది

### రామ్‌దేవ్‌రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్

**కూకట్‌పల్లి, అక్టోబర్ 26, (అక్షర గళం):**
డాక్టర్ అబ్దుల్ కలాం స్ఫూర్తి మనందరికీ సేవా దృక్పథాన్ని కల్పించిందని రామ్‌దేవ్‌రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్ అన్నారు. శాస్త్రవేత్త, భారత మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి ఉత్సవాల సందర్భంగా యాక్టివ్ నౌ ఫౌండేషన్ ఆధ్వర్యంలో “డాక్టర్ అబ్దుల్ కలాం ఎక్సలెన్సీ అవార్డ్స 2025” ప్రదానోత్సవం ఆదివారం హైటెక్స్‌లో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సామాజిక సేవ, వైద్య సేవ, విద్యా రంగాలలో విశిష్ట సేవలందిస్తున్న వ్యక్తులను గుర్తించి వారిని సత్కరించేందుకు ఈ అవార్డులు ప్రతి సంవత్సరం అందజేయబడుతుంటాయి. ఈ ఏడాది రామ్‌దేవ్‌రావు హాస్పిటల్ నుండి వివిధ విభాగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న. ఉత్తమ అడ్మినిస్ట్రేటివ్ ఎక్సలెన్సీ అవార్డు క్రాంతికుమార్, లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు (విశ్రాంత నర్సింగ్ ఉద్యోగిని) పి. రాహెల్ –ఫ్లోరెన్స్ నైటింగేల్ ఎక్సలెన్సీ అవార్డు ఉత్తమ నర్సింగ్ సూపరింటెండెంట్ ఎన్.మేరీ డేవిడ్, క్రిటికల్ కేర్ ఎక్సలెన్సీ అవార్డు సిస్టర్ శోభారాణి, ఎమర్జెన్సీ ఎక్సలెన్సీ అవార్డు సిస్టర్ శ్యామల ,సర్జికల్ ఎక్సలెన్సీ అవార్డు సిస్టర్ సావిత్రి, ఉత్తమ పేషెంట్ కేర్ అవార్డు సిస్టర్ సునీత , ఉత్తమ సర్జికల్ సేఫ్టీ అవార్డు సిస్టర్ జి. రాణి, ఉత్తమ మదర్ అండ్ చైల్డ్ కేర్ అవార్డు సిస్టర్ ద్వారక, ఉత్తమ విఐపి పేషెంట్ కేర్ అవార్డు సిస్టర్ శ్వేతలకు ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథులుగా హాజరైన రామ్‌దేవ్‌రావు హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కమలాకర్, సీఈఓ డాక్టర్ ఎన్.యోబు, ఫణీంద్ర, మల్లారెడ్డి గ్రూప్ చైర్మన్ ప్రీతి రెడ్డి, ప్రముఖ విద్యావేత్త గ్లోరీ విజయలత లు పాల్గొని అవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కమలాకర్ మాట్లాడుతూ రామ్‌దేవ్‌రావు హాస్పిటల్ సిబ్బంది ప్రతీ ఒక్కరూ రోగుల పట్ల అపారమైన నిబద్ధతతో పనిచేస్తున్నారు.

ఈ అవార్డులు వారి అంకితభావానికి గుర్తింపు” అని అన్నారు. డాక్టర్ ఎన్. యోబు మాట్లాడుతూ “ఆసుపత్రి విజయం కేవలం వైద్యులకే కాదు, నర్సింగ్, అడ్మినిస్ట్రేటివ్ బృందాల కృషికీ సమానమైన భాగం ఉందన్నారు. అవార్డులు అందుకున్న సిబ్బంది ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, “డాక్టర్ అబ్దుల్ కలాం ఆలోచనల స్ఫూర్తితో మేము సేవా తత్పరతతో ముందుకు సాగుతామన్నారు. ఇది కేవలం అవార్డు కాదు బాధ్యతా గుర్తింపు” అని తెలిపారు.

# శభాష్ సైబరాబాద్ పోలీస్.. అంటూ కొనియాడిన కేరళ పోలీస్ బృందం

### బాలానగర్ పోలీసుల అద్భుత సమన్వయంతో మిస్సింగ్ కేసు సుఖాంతం

### సైబరాబాద్ పోలీసుల సాంకేతిక పరిజ్ఞానంపై ప్రశంసలు



**కూకట్ పల్లి, అక్టోబర్ 26, (అక్షర గళం):** కేరళ రాష్ట్రం ఆలప్పుళ జిల్లా, నూరానాడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదృశ్యమైన మహిళ బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆ చూకి లభించింది. దీంతో అదృశ్యమైన కేసును సుఖాంతం చేసిన బాలానగర్ పోలీసులను కేరళ పోలీస్ బృందం ప్రశంసించారు. వివరాల్లోకి వెళ్ళితే..... తన భార్య కనిపించడం లేదంటూ ఓ రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేరళ రాష్ట్రం ఆలప్పుళ జిల్లా, నూరానాడ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కేసు నమోదు చేసుకున్న కేరళ పోలీసులు, దర్యాప్తులో భాగంగా సేకరించిన సాంకేతిక ఆధారాల ద్వారా ఆ మహిళ ఆచూకీ హైదరాబాద్‌లోని బాలానగర్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. దీంతో కేరళ పోలీస్ సిజు నేతృత్వంలో రాజేష్, జాయిష్, రీజని అనే నలుగురు కేరళ పోలీసు సిబ్బంది మఫ్టీలో శనివారం హైదరాబాద్ చేరుకున్నారు. వారు బాలానగర్ సీఐ టి. నరసింహా రాజును కలిసి విషయం వివరించి, తమకు సహాయం చేయాల్సిందిగా కోరారు. ఇన్‌స్పెక్టర్ నరసింహా రాజు వెంటనే స్పందించి, సిబ్బందిని కేరళ బృందానికి సహాయకులుగా కేటాయించడమే కాక, సాంకేతిక అంశాల్లో కీలక సహకారాన్ని అందించారు. రెండు రాష్ట్రాల పోలీస్ శాఖలు అత్యున్నత సమన్వయంతో పనిచేయడంతో, గంటల వ్యవధిలోనే అదృశ్యమైన మహిళ ఆచూకీ లభించింది. పోలీసులు ఆ మహిళను ప్రోటోకాల్ ప్రకారం బాలానగర్ పోలీస్ స్టేషన్‌లో హాజరుపరిచి, అనంతరం కేరళకు తరలించారు.కీలకమైన ఈ కేసులో చివరి నిమిషంలో సహాయం కోరినప్పటికీ, బాధ్యతగా తీసుకుని సహకరించిన బాలానగర్ పోలీసులకు కేరళ పోలీసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. “నిమిషాల వ్యవధిలోనే కేసు పరిష్కారం కావడం ఎంతో సంతోషకరం” అని బాలానగర్ సీఐ నరసింహా రాజు తన ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ ఆపరేషన్‌లో గ్రౌండ్ లెవెల్‌లో కీలకపాత్ర పోషించిన ప్రతి పోలీసు సిబ్బందిని కేరళ బృందం ప్రశంసించారు.

# అక్రమ డ్రైనేజ్ కలెక్షన్లను ఆపాలి

### సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్

**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 26, (అక్షర గళం):**
సర్వే నెంబర్ – 233/15 ప్రభుత్వ భూమిలో జరుతున్న అక్రమ నిర్మాణాల నుండి ఇందిరమ్మ ఫేస్–3లోకి డ్రైనేజ్ కలెక్షన్ వేస్తున్నారని, అట్టి అక్రమ డ్రైనేజ్ కలెక్షన్లను ఆపాలని సీపీఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలభిందెల శ్రీనివాస్ అన్నారు. ఆదివారం సీపీఐ నాయకులు పొన్నికంటి దస్తగిరి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిజాంపేట్ సర్వే నెంబర్ – 233/15 ప్రభుత్వ స్థలం లో 150 గజలలో అక్రమ నిర్మాణం జరిగింది అని నేను కాదు సర్వేయర్ సింధు చెప్పారు అని అన్నారు .

ఈ అక్రమ్ నిర్మాణం పై అనేక సార్లు ముఖ్యమంత్రి ప్రజా భవన్ తో మొదలు కొని మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆర్డీఓ, బాచుపల్లి మండల తహసీల్దార్ ఫుల్ సింగ్ చౌహన్, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ షబ్బీర్ అలీ, రెవిన్యూ ఇన్స్పెక్టర్ భాను చందర్, సర్వేయర్ సింధు కి పిర్యాదు చేయడం జరిగింది అని అన్నారు . ఇప్పడి వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదుఅని



అన్నారు. అదే అదునుగా చేసుకొని ఇప్పుడు అక్రమ నిర్మాణాల నుండి వెనుక వున్నా ఇందిరమ్మ ఫేస్ –3 డ్రైనేజ్ మాన్యువల్ కి కలెక్షన్ ఇస్తున్నారు. కనుక అట్టి అక్రమ డ్రైనేజ్ కలెక్షన్లను ఆపాలని వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున స్థానిక ప్రజలను సమీకరించి పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్, ఎం. రామ్ బాబు, మల్లేష్, రాజు, రామ ఆంజనేయులు, వినాయక్, జగదీశ్, పి. కవిత, సుధా, అంజలి, లత, కుసుమ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై సమష్టి పోరాటం..

### - టిడబ్లుజెఎఫ్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్

**ఆమనగల్లు, అక్టోబర్ 26 (అక్షర గళం):**
జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై సమష్టిగా పోరాడుతూ హక్కులను సాధించుకోవాలని బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ అన్నారు. ఆదివారం ఆమనగల్లు పట్టణ కేంద్రంలో టిడబ్ల్యూజేఎఫ్ బ్లాక్ అధ్యక్షులు దరువుల శంకర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జర్నలిస్టులకు అక్రి డేషన్స్, హెల్త్ కార్డు, ఇండ్ల స్థలాల కొరకై టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో సాధించేవరకు పోరాడుతామని అన్నారు.

ప్రభుత్వాలు మారిన జర్నలిస్టులకు ఇచ్చిన



హామీలు అమలు కాకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. జర్నలిస్టులంతా ఐక్యతతో ముందుకు సాగి మనకు దక్కాల్సిన హక్కులు సాధించుకోవాలని పిలుపు నిచ్చారు. అర్హులైన జర్నలిస్టులందరికి ప్రభుత్వపరంగా సంక్షేమ పథకాలు అందించేలా పాలకులు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఇటీవల రంగారెడ్డి జిల్లా 3వ మహాసభలను విజయ వంతం చేసిన జర్నలిస్టు మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా మహాసభల ఆహ్వాన కమిటీ అధ్యక్షులు యూనూస్, బ్లాక్ ప్రధాన కార్యదర్శి నరేష్, బ్లాక్ గౌరవ అధ్యక్షులు నర్సింహ్మా, ఉపాధ్యక్షులు చప్పిడి తిరుపతి, కోశాధికారి యాదగిరి, సంఘం సభ్యులు తూర్పు శ్రీను, అబ్దుల్ హాఫీజ్, శేఖర్, ఇమ్రాన్, అబ్దుల్ ఖలీమ్, యాదగిరి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సొంతింటి కల నెరవేరుతోంది..

**- చల్లా సురేందర్ రెడ్డి**

**ఆమనగల్లు, అక్టోబర్ 26 (అక్షర గళం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంతో పేదల సొంతింటి కల నెరవేరుతోందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లా సురేందర్ రెడ్డి అన్నారు. కడ్తాల్ మండలం చల్లంపల్లి గ్రామానికి చెందిన గడ్డం ఆండాలమ్మ జగత్ రెడ్డికి మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆదివారం స్థానిక అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా చల్లా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలోని నిరుపేదలు, గూడు లేనివారు ఆత్మగౌరవంతో బతకాలనే ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని నిర్ణయించిందని తెలిపారు. గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్రూమ్ ఇల్లు కూడా నిర్మించి ఇవ్వలేదన్నారు. గతంలో ఎంతోమందికి ఇళ్లను ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు కూడా ఇళ్లను ఇచ్చేందుకు సిద్ధంగా ఉందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్, మాజీ సర్పంచ్ నాయిని నరేందర్ రెడ్డి, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షుడు బొజ్జ నారాయణ రెడ్డి, కొౖట రాంరెడ్డి, యెదురు శ్రీను, నాయిని జంగయ్య, గోసుల సంజీవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మన్ కి బాత్ దేశ ప్రజలకు ప్రేరణిస్తుంది

**- బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నర్సింహా**


**ఆమనగల్లు, అక్టోబర్ 26 (అక్షర గళం):** భారత ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ దేశ ప్రజలకు ప్రేరణిస్తుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోరటి నర్సింహా తెలిపారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలో ఆదివారం దూరదర్శన్ లో 127వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని బీజేపీ జిల్లా ప్రధాన




కార్యదర్శి గోరటి నర్సింహా, జిల్లా కౌన్సిల్ సభ్యులు చెక్కల లక్ష్మణ్ తో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమం దేశ ప్రజలకు ప్రేరణనిచ్చే అనేక అంశాలను స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడి పాత్ర ఎంత ముఖ్యమో ఉద్ఘాటిస్తుందని అని తెలియజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్ రెడ్డి, మండల అధ్యక్షుడు ఎర్రవోలు శ్రీనివాస్ కెకె, మాజీ కౌన్సిలర్ చెన్నకేశవులు, పార్లమెంట్ బీజేవైఎం కో కన్వీనర్ రవి రాథోడ్, మహేష్ యాదవ్, బాలు నాయక్, రామస్వామి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఆశీర్వచనాలు.. పలకరింపులు

**ఆమనగల్లు, అక్టోబర్ 26 (అక్షర గళం):** ఆమనగల్లు మండల మాజీ వైస్ ఎంపీపీ నిట్ట మంగమ్మ నారాయణ సోదరుడు పర్వతాలు కుమారుడి వివాహ వేడుకలు ఆదివారం హైదరాబాద్ లోని కర్మన్ ఘాట్ లో జరిగింది. ఈ వేడుకలకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. అదేవిధంగా తలకొండ పల్లి మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి బామ్మర్ది కోటిరెడ్డి లావణ్య వివాహం తుర్క యంజాల్ తులిప్స్ గ్రాండ్ లో జరిగింది. వేడుకలకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరై నూతన





వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆమనగల్లు మున్సిపల్ అధ్యక్షుడు వస్పుల మానయ్య సోదరుడు కుమారుడు అశోక్ అంకిత వివాహ వేడుకలకు హాజరయ్యారు. నూతన వదలను వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వేడుకలలో టీపీసీసీ సభ్యులు అయిళ్ల శ్రీనివాస్ గౌడ్, అమనగల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ యాట గీత నర్సింహా, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహా, డైరెక్టర్ వస్పుల శ్రీశైలం, అంజయ్య గుప్తా, మాజీ మండల అధ్యక్షుడు మండ్లి రాములు, జిల్లా గ్రంథాలయ మాజీ డైరెక్టర్ వస్పుల జంగయ్య, వెంకట్ రెడ్డి, మదన్, జిల్లా సోషల్ మీడియా కో కో బత్తోజు ఆర్డినేటర్ విష్ణువర్ధన్, రాజేందర్ నాయక్, రఘు రాములు, శేఖర్ రెడ్డి, జైపాల్ రెడ్డి, రాజు యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# కపిలవాయి దిలీప్ కుమార్ కార్నర్ మీటింగ్‌ను జయప్రదం చేయండి : కట్టా సతీశ

**భద్రాద్రికొత్తగూడెం,26 అక్టోబర్(అక్షర గళం):** ఎన్నికల హామీల అమలులో సీఎం రేవంత్ రెడ్డి నేత్రుత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తు రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ చేపట్టిన సామాజిక చైతన్య రథయాత్ర మంగళవారం కొత్తగూడెం చేరుకోనున్నట్టు రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్టా సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుడుతు స్థానిక సంస్థల్లో బిసీలకు 42శాతం రిజర్వేషన్ అమలు, తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య పరిష్కారానికై 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల భర్తీ, నిరుద్యోగ భృతి బకాయిల చెల్లింపు, యువత రాజకీయంలోకి రావాలి తెలంగాణను ఏలుకోవాలనే లక్ష్యంతో రాష్ట్రీయ లోక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ చేపట్టిన సామాజిక చైతన్య రథయాత్ర రేపు అనగా 28వ తేదీ మంగళవారం ఉదయం 11 గంటలకు కొత్తగూడెం రైల్వే స్టేషన్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన కర్నార్ మీటింగ్ ను విజయవంతం చేయాలని రాష్ట్రీయ లోక్ దళ్ పార్టీ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు కట్టా సతీష్ పిలుపునిచ్చారు.

# ఫ్రైడే.. డ్రైడేపై పట్టింపు ఏదీ?

**ఆమనగల్లు, అక్టోబర్ 26 (అక్షర గళం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతి మంగళ, శుక్రవారాల్లో గ్రామాలతో పట్టణ ప్రాంతాల్లో డ్రైడే కార్యక్రమాలను నిర్వహించాలని ఆదేశించిన వాటిని అమలుపరుచడంలో అధికారులు విఫలమవుతున్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో పంచాయతీ అధికారులతో పాటు వైద్యసిబ్బంది కలిసి పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారిని చైతన్య పర్చాల్సిన అవసరం ఉన్న కేవలం అప్పుడప్పుడు అక్కడక్కడ ఆయా కాలనీల్లో బ్లీచింగ్ చల్లడంతోనే సరిపెడుతున్నారు.

ఇక మున్సిపాలిటీలోని ఆయా వార్డుల్లో చెత్తచెదారంతో పాటు వర్షపునీరు నిల్వ ఉన్న వాటిని తొలగిం చడంలో విఫలమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలోని 9 వార్డులో విద్యానగర్ మురుగునీరు సంవత్సరాల తరబడి నిల్వ ఉంది. ఈగలు, దోమల సంఖ్య విపరీతంగా ఉందని దీంతో ప్రజలు జ్వరాల బారిన పడుతున్నారని కాలనీ వాసులు పలుమార్లు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేదని ఆరోపిస్తున్నారు.



ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైడే కార్యక్రమాలను నిర్వహిస్తూ పట్టణం, గ్రామాల్లో అపరిశుభ్రం లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతో బీఆర్ఎస్ చాప్టర్ క్లోజ్..

**- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**హైదరాబాద్,అక్టోబర్26 (అక్షరగళం):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కోరారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో భారత రాష్ట్ర సమితి కథ పరిసమాప్తం కాబోతోందని జోస్యం చెప్పారు. జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా వెంగళరావునగర్ డివిజన్‌లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో మంత్రి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ... జూబ్లీహిల్స్ ప్రజలకు నవీన్ యాదవ్ గురించి కొత్తగా చెప్పాల్సిన అవసరం లేదని అన్నారు. నవీన్ 20 ఏళ్లుగా ప్రజల మధ్యలో ఉన్నారని.. సౌమ్యుడు, విద్యావేత్త అని పేర్కొన్నారు. నవీన్ యాదవ్‌ను ఎన్నుకోవడం ద్వారా జూబ్లీహిల్స్‌కు మాత్రమే కాకుండా హైదరాబాద్‌కు ఒక మంచి నాయకుడిని తీసుకొచ్చినట్టు అవుతుందని అన్నారు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలుగా విధ్వంసానికి గురైందని మంత్రి తుమ్మల ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ కుయుక్తులను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీకి చారిత్రక తీర్పు ఇచ్చి, బీఆర్ఎస్‌ను రాజకీయంగా సమాధి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ అంటేనే అవినీతి, అణచివేత అని మంత్రి తుమ్మల విమర్శించారు. ఇప్పుడు ఆ పార్టీకి శాశ్వతంగా ముగింపు పలకాల్సిన సమయం వచ్చిందని చెప్పారు.

మినీ ఇండియా లాంటి హైదరాబాద్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి విజనరీగా పని చేస్తున్నారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపపారు. జూబ్లీహిల్స్ ఓటర్లంతా సీఎం రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. స్థానికుడైన నవీన్ యాదవ్‌కు ప్రజా సమస్యలపై అవగాహన ఉందని.. ఆయనను గెలిపించడం ద్వారా నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి



చేసుకోవచ్చని తుమ్మల చెప్పారు. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే నియోజకవర్గంలో రోడ్లు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తారని భరోసా ఇచ్చారు.

ఇక, మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో నవీన్ యాదవ్ తరఫున ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...నవీన్ యాదవ్‌ను అత్యధిక భారీ మెజారిటీతో గెలిపించాల్సిందిగా ప్రజలను కోరుతున్నట్టుగా చెప్పారు. జూబ్లీహిల్స్ గడ్డపై ఎగిరేది కాంగ్రెస్ జెండానేనని ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్ ఎమ్మెల్యేగా గెలిచినట్టేనని అన్నారు.

ఇక, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో 58 మంది అభ్యర్థులు నిలిచిన సంగతి తెలిసిందే. ప్రధాన పార్టీలైన బీఆర్ఎస్ తరఫున మాగంటి సునీత, కాంగ్రెస్ తరఫున నవీన్ యాదవ్, బీజేపీ నుంచి దీపక్ రెడ్డి బరిలో నిలిచారు. ఇక, జూబ్లీహిల్స్ ఉపఎన్నికకు నవంబరు 11న పోలింగ్ జరగనుండగా, నవంబరు 14న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు.

# పేద ఖైదీలకి బెయిల్ ష్యూరిటీ ప్రభుత్వం చెల్లించాలి: సుప్రీం కోర్టు

**న్యూ ఢిల్లీ, అక్టోబర్26(అక్షరగళం):** దేశంలో జైళ్లలో మగ్గిపోతున్న విచారణలో ఉన్న పేద ఖైదీలకు సుప్రీం కోర్టు గుడ్ న్యూస్ చెప్పింది. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన నిందితులు బెయిల్ మంజూరు అయినప్పటికీ డబ్బులు లేక బెయిల్ బాండ్లు సమర్పించలేకపోవడంతో జైలులోనే ఉండిపోతున్న నేపథ్యంలో సుప్రీం ధర్మాసనం కీలక నిర్ణయం వెలువరించింది. ఏదైనా నేరం చేసి ఒక పేద వ్యక్తి అరెస్ట్ అయి, విచారణ ఖైదీగా జైలులో ఉండి బెయిల్ కోసం ష్యూరిటీ మొత్తం సమర్పించలేని పరిస్థితిలో ఉంటే... సంబంధిత ప్రభుత్వం జిల్లా న్యాయ సేవల సంస్థ ద్వారా విడుదలకు అవసరమైన మొత్తాన్ని అందించాలని సుప్రీం కోర్టు తెలిపింది. ఈ మేరకు ఒక ప్రత్యేకమైన ప్రామాణిక ఆపరేటింగ్ విధానాన్ని (ఎస్‌వోపీ)రూపొందించింది. ఈ మేరకు టైమ్స్ ఆఫ్ ఇండియా రిపోర్టు చేసింది. అమికస్ క్యూరీ సూచనలను చేర్చిన తర్వాత సుప్రీంకోర్టు కొత్త ఎస్‌వోపీ రూపొందించింది.



వేలాది మంది విచారణలో ఉన్న ఖైదీలు బెయిల్ మంజూరు అయినప్పటికీ... బెయిల్ బాండ్లను సమర్పించకపోవడం (ష్యూరిటీతో కూడిన, షూరిటీ లేకపోయిన) వల్లే జైలులో మగ్గుతున్నారని తెలుసుకున్న సుప్రీం ధర్మాసనం... ఈ అంశాన్ని సుమోటోగా తీసుకుంది. అమికస్ క్యూరీ, సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ లూత్రా, అదనపు సొలిసిటర్ జనరల్ ఐశ్వర్య భాటి సూచనలను చేర్చిన తర్వాత న్యాయమూర్తులు జస్టిస్ ఎంఎం సుందరేష్, జస్టిస్ ఎస్సీ శర్మల ధర్మాసనం కొత్త ఈ కొత్త ఎస్‌వోపీని సిద్ధం చేసింది.

జిల్లా న్యాయ సేవల సంస్థ (డీఎల్ఎస్ఏ) రూ. లక్ష వరకు పూచీకత్తు మొత్తాన్ని సమర్పించవచ్చని... అయితే ట్రయల్ కోర్టు సమర్పించాల్సిన ష్యూరిటీ రూ. 1 లక్ష కంటే ఎక్కువగా నిర్ణయించినట్లయితే, ఆ మొత్తాన్ని తగ్గించడానికి దరఖాస్తును దాఖలు చేయాలని ధర్మాసనం పేర్కొంది.


కొత్త మార్గదర్శకాల ప్రకారం... ఎవరైనా విచారణలో ఉన్న ఖైదీకి బెయిల్ మంజూరు అయినప్పటికీ ఏడు రోజుల్లోపు జైలు నుండి విడుదల కాకపోతే, జైలు అధికారులు డీఎల్ఎస్ఏ కార్యదర్శికి తెలియజేయాల్సి ఉంటుంది. దీంతో డీఎల్ఎస్ఏ కార్యదర్శి వెంటనే ఆ ఖైదీ సేవింగ్స్ అకౌంట్‌లో నిధులు ఉన్నాయో లేదో ధ్రువీకరించడానికి ఒక వ్యక్తిని నియమిస్తారు. అయితే నిందితుడి వద్ద డబ్బు లేనట్టుగా తేలితే... జిల్లా స్థాయి సాధికార కమిటీ నివేదిక అందిన తేదీ నుంచి ఐదు రోజుల వ్యవధిలోపు డీఎల్ఎస్ఏ సిఫార్సుపై పూచీకత్తు కోసం నిధులను విడుదల చేయమని నిర్దేశిస్తుంది.

"విచారణలో ఉన్న ఖైదీకి పేద ఖైదీలకు మద్దతు పథకం కింద ఆర్థిక సహాయం ప్రయోజనాన్ని అందించాని సాధికార కమిటీ సిఫార్సు చేసిన కేసులకు, ఒక ఖైదీకి రూ. 50,000 వరకు అవసరమైన మొత్తాన్ని ఫిక్స్‌డ్ డిపాజిట్ లేదా ఏదైనా ఇతర సూచించిన పద్ధతి ద్వారా డ్రా చేసి సంబంధిత కోర్టుకు అందుబాటులో ఉంచాలని ఆదేశించవచ్చు" అని సుప్రీం ధర్మాసనం పేర్కొంది.

## తెలంగాణలోని మున్సిపాలిటీలకు భారీగా నిధులు...

**సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు...**

**హైదరాబాద్,అక్టోబర్26(అక్షరగళం):** తెలంగాణలోని మున్సిపాలిటీలకు రాష్ట్ర ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్ చెప్పింది. తెలంగాణ కోర్ అర్బన్ సిటీ మినహాయించి... రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం రూ. 2,780 కోట్లు మంజూరు చేసింది. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణ రైజింగ్ విజన్ 2027లో భాగంగా 138 మునిసిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్లలో ఈ నిధులను ఖర్చు చేయాలని చెప్పారు. కొత్త మున్సిపాలిటీలు, కొత్త గ్రామాలు విలీనమైన



మున్సిపాలిటీల్లో పనులకు ప్రాధాన్యమివ్వాలని సూచించారు.

ఈ నిధులతో మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్‌ల పరిధిలో 2,432 పనులు చేపట్టనున్నారు. ఈ పనులకు వీలైనంత త్వరగా ప్రారంభించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పెరుగుతున్న పట్టణ జనాభా అవసరాలకు అనుగుణంగా అవసరమైన అభివృద్ధి ప్రాజెక్టులను చేపట్టాలని అధికారులకు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనలను అనుసరించి కోర్ అర్బన్ సిటీ మినహాయించి మినహా అన్ని మునిసిపాలిటీలలో అభివృద్ధి ప్రాజెక్టుల కోసం మున్సిపల్ శాఖ ఈ నిధులను విడుదల చేసింది. ఈ పనులకు వెంటనే టెండర్లు పిలిచి, పనులు మొదలుపెట్టాలని... వచ్చే ఏడాది మార్చి నాటికి కచ్చితంగా అన్ని పనులు పూర్తి చేయాలని ఆదేశించింది.

ఈ నిధుల పంపిణీ విషయానికి వస్తే, కొత్త మున్సిపాలిటీలు, పాత మున్సిపాలిటీలకు ఒక్కోదానికి రూ.15 కోట్లు, కొత్త కార్పొరేషన్లకు రూ.30 కోట్లు, గ్రామాలను విలీనం చేసిన మున్సిపాలిటీలకు రూ.20 కోట్ల చొప్పున వెంటనే పంపిణీ చేయనున్నారు. ఈ నిధులను ప్రాధాన్యత క్రమంలో ఖర్చు చేయడానికి మున్సిపల్ పరిపాలన విభాగం మార్గదర్శకాలను సిద్ధం చేసిందని అధికారిక వర్గాలు తెలిపాయి.

# మరో స్లీపర్ బస్సులో మంటలు..

లక్నో: కర్నూల్ బస్సు ప్రమాదం మరువక ముందై మరో స్లీపర్ బస్సు అగ్ని ప్రమాదానికి గురైంది. యుపికి చెందిన ఓ ప్రైవేటు బస్సుకు పెను ప్రమాదం తప్పింది. డబుల్ డెక్కల్ స్లీపర్ బస్సులో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. అయితే డ్రైవర్ అప్రమత్తతతో ప్రయాణికులు ఈ ప్రమాదం నుంచి బయటపడ్డారు. ఆదివారం ఉదయం ఆగ్రా-లక్నో ఎక్స్‌ప్రెస్ హైవేపై వెళ్తున్న ఓ ఎసి బస్సు టైర్ల కింద నుంచి మంటలు చెలరేగాయి. ఇది గమనించిన డ్రైవర్ వెంటనే బస్సును ఆపేసి అందరు ప్రయాణికులను కిందికి దింపేశారు. వెంటనే పోలీసులు, అగ్ని మాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు అక్కడకు చేరుకొని మంటలను అదుపు చేశారు. ఢిల్లీ నుంచి లక్నో మీదుగా గోండా వస్తున్న సమయంలో టోల్ ప్లాజాకు 500 మీటర్ల దూరంలో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసుల తెలిపారు. ఆ సమయంలో బస్సులో 39 మంది ప్రయాణికులు ఉన్నారని.. ఎలాంటి ప్రాణా నష్టం కానీ, గాయాలు కావడం కానీ జరగలేదన్నారు. ప్రమాదం నుంచి కాపాడిన డ్రైవర్ జగత్ సింగ్‌ను ప్రశంసించారు.

